క్లుప్తంగా

రక్త దాన శిబిరం

పిడుగురాళ్ల: పట్టణంలోని భవనాశి యల్లారావు కల్యాణ మండపంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా యువిజన విభాగం వైస్ ప్రెసిడెంట్ ఇల్లూరి వెంకటరామిరెడ్డి, గురజాల నియోజక వర్గ అధ్యక్షులు బోల్నేడి సాంబశివరావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జబీర్ పాల్గొన్నారు.

రిటైర్డు టీచర్ గంగిరెడ్డి మృతి



రెంటచింతల: స్థానిక శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, వైఆర్ఎస్ హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పల్లెర్ల గంగిరెడ్డి(76) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. గంగిరెడ్డి కొంతకాలంగా చికిత్స పొందుతూ గుంటూరు పట్టణంలోని ఓ కార్పొరేట్ వైద్యశాలలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గంగిరెడ్డి మాస్టారు స్థానిక ఎల్ఎల్ఆర్ పాఠశాలలో, వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా, హెచ్ఎంగా, శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్‌గా(2020-22) వరకు అంకిత భావంతో పనిచేశారు. ఆయనకు భార్య మంగమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతికి ఎండోమెంట్ ఈఓ గాదె రామిరెడ్డి, ప్రస్తుత దేవస్థానం చైర్మన్ పల్లెర్ల లక్ష్మారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు పల్లెర్ల నాగిరెడ్డి, గురువారెడ్డి సంతాపం తెలిపారు.

సంక్షేమం... అభివృద్ధి రెండు కళ్లు

రెంటచింతల: రాష్ట్ర ప్రజల సంక్షేమం... రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు రెండు కళ్లు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం రెంటచింతలలోని అంబేడ్కర్ నగర్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో నిర్వహించారు.

బాబు మోసం గురించి విస్తృత ప్రచారం



మాచర్ల: బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ- 2024 నుంచి ఇప్పటి వరకు మోసగించిన బాబు, ప్రస్తుతం మ్యానిఫెస్టో ఆన్‌లైన్‌లో లేకుండా చేశారని వైఎస్సార్ సీపీ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు తాడి వెంకటేశ్వరరెడ్డి, యరబోతుల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, మాజీ ఎంపీపీ పోతురెడ్డి కోటిరెడ్డి, సంపూర్ణమ్మ, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, కారంపూడి మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, దుర్గి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ సభ్యుడు శెట్టిపల్లి యలమంద అన్నారు. మంగళవారం వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ హామీలు అమలు చేయకుండానే ఇంటింటి పేరుతో అబద్దాలు చెబుతూ ఎమ్మెల్యేలు అధికారం ఉందని, మోసపూరితంగా ఏవో ముచ్చటి చెబుతున్నారన్నారు. పట్టణ అధ్యక్షులు పోలా శ్రీను, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు బత్తుల ఏడుకొండలు, కె.కోటయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బూదాల మరియమ్మ, మేకల కోటిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల దాడులు



దాచేపల్లి: విద్యుత్ శాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. మండల వ్యాప్తంగా జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.3.50 లక్షల అపరాధ రుసుం విధించారు. వివరాలు.. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎస్.సింగయ్య పర్యవేక్షణలో 60 మంది అధికారులు, 108 మంది సిబ్బంది, 60 బృందాలుగా ఏర్పడి 5,060 విద్యుత్ సరీ్వసులను తనిఖీ చేశారు. విద్యుత్ చౌర్యం, మీటర్ లేకుండా విద్యుత్ వాడకం, అధిక లోడు విద్యుత్ వాడుతున్న 123 మంది నుంచి రూ.3.50 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. తనిఖీల్లో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తిస్తే భారీ స్థాయిలో అపరాధ రుసుం వసూలు చేస్తామన్నారు. తనిఖీల్లో డీఈలు కె.రవికుమార్, ఎస్.మల్లికార్జున ప్రసాద్, టి.వీరేశ్వరరావు, ఏఈలు దండే నాగేశ్వరరావు, కే.కోటేశ్వరరావు, ఎం.సతీష్, యూ శివశంకర్ పాల్గొన్నారు.

జన హృదయ నేత వైఎస్సార్

- ఘనంగా జయంతి వేడుకలు
- భారీ బైక్ ర్యాలీ



పిడుగురాళ్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి మాట్లాడుతున్న కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: జన హృదయ నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అడితీల సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం, అంజిరెడ్డి హాస్పిటల్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు అందించారు. పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పథకాలు అందించి ప్రజల హృదయాల్లో చెరగని నేతగా మిగిలాడని తెలిపారు. ఆరోగ్య శ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి గొప్ప పథకాలకు శ్రీకారం చుట్టి ఎంతో మందికి ప్రాణాలు నిలబెట్టిన మహనీయుడయ్యాడని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సెక్రటరి రేపాల శ్రీనివాసరావు, వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు మాదాల కిరణ్, చింతా సుబ్బారెడ్డి, కొక్కెర శ్రీను, షేక్ జైలాబ్దిన్, చింతా వెంకటరామారావు, దొండేటి వెంకటరెడ్డి, నందిపాటి రమణారెడ్డి, గుర్రం అప్పిరెడ్డి, పాశం వెంకటేశ్వరరెడ్డి(చిన్నోడు), తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి, గాదె అనంతారెడ్డి, మేకపోతు సైదారెడ్డి, ముక్తా మరియదాసు, సత్తార్ సీతరామిరెడ్డి, కాలే మాణిక్యరావు, కందులూరి శివయ్య, శెట్టుపల్లి పూర్ణ, బద్దాయి పాల్గొన్నారు.

మండలంలో..

పిడుగురాళ్లరూరల్: జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డినేనని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడులో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, రాష్ట్ర వైద్య అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ హాజరయ్యారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాతులూరి బాబు, మాజీ వైస్ ఎంపీపీ సూరాబత్తుని శ్రీనివాసరావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాశీం, జమాల్, పల్నాడు జిల్లా కార్యదర్శి మణి, మాజీ సర్పంచి సిగా యలమందరావు, లక్ష్మయ్య, హనుమయ్య, బి.సుక్లయ్య, పి.హనుమంతరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో..

మండలంలోని బ్రాహ్మణపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ ఖాశింబి బడేషా, ఎంపీటీసీలు నాగిరెడ్డి, మాజీ సర్పంచి చంద్రబారెడ్డి, రామిరెడ్డి, షేక్ మాబు సైదా(గుండు), ఆదిరెడ్డి, మరియదాసు, వై.లింగయ్య, వి.సిరిప్రతాప్‌రెడ్డి, షేక్ మాబు పాల్గొన్నారు.

మాచర్లలో..

మాచర్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి కొనియాడాన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి మంగళవారం నిర్వహించారు. పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. కె.కోటయ్య, పల్నాడు జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి పెద మల్లుస్వామి, నాయకులు పోతురెడ్డి కోటిరెడ్డి మాట్లాడారు. తొలుత కార్యాలయంలో కేక్ కట్ చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ముక్కాల కోటిరెడ్డి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ జయపాల్, రాష్ట్ర ఎస్సీ విభాగం సంయుక్త కార్యదర్శి మాచర్ల సుందరరావు, మైనార్టీ విభాగ నాయకులు మస్తాన్, నాగూర్ వలి, సత్తార్, పట్లవీడు పుల్లారెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, పార్టీ దుర్గి మండల అధ్యక్షులు ఉన్నం పెద్దబ్బాయ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రెంటాల భాస్కర్‌రెడ్డి, లెదర్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బూదాల మరియమ్మ, నవులూరి చెన్నారెడ్డి, కొత్తపల్లి సర్పంచి ఓరుగంటి చిన్నా, మాజీ సర్పంచులు జూకూరి వెంకట్రామయ్య, ఈశ్వరయ్య, కౌన్సిలర్లు మందా సంతోష్, వేల్పుల గురవయ్య, మాచర్ల సుందరరావు, జిల్లా గిరిజన విభాగం నాయకులు రంగా నాయక్, ఆత్మకూరి సురేష్, చికెన్ పవన్, కంభంపాటి అమర్, కొత్తపల్లి నాగేశ్వరరావు, దేవిరెడ్డి శ్రీనివాస రెడ్డి, చిల్లంచర్ల సత్యం, బైరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎం.శ్రీనివాసరావు, శంకర్, సంపూర్ణమ్మ, అన్నెం అనంతరామమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

దాచేపల్లి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సంక్షేమం, అభివృద్ధి ప్రదాత అని నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సాంబయ్య అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహానేత డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంజనాపురం రైల్వే గేట్ వద్ద డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షురాలు దేవళ్ల రేవతి పూలదండలు వేసి నివాళులర్పించారు. నారాయణపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. నారాయణపురం రెడ్ల బజారు, దాచేపల్లి రెడ్ల బజారు, నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు, దాచేపల్లి ఎస్సీ కాలనీ, ఇందిరా కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు పూలదండలు వేసి నివాళులర్పించారు. కేసానుపల్లి, తక్కెళ్లపాడు, ముత్యాలంపాడు, తంగెడ, గామాలపాడు, శ్రీనగర్, రామాపురం, పొందుగల, పెదగార్లపాడు, నడికుడి గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చైర్మన్ సాంబయ్య మాట్లాడుతూ వైఎస్సార్ పాలన ఒక సువర్ణ యుగమని కొనియాడారు. వైఎస్సార్ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసి వారి గుండెల్లో నిలిచారని అని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోటా కృష్ణ, షేక్ సుభాని, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, ఎంపీపీ కందుల జాను, జెడ్పీటీసీ సభ్యులు మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, వైఎస్సార్ తండా అబ్దుల్ సత్తార్, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు కొమరబత్తిన విజయ్ కుమార్, షేక్ ఖాదర్ బాషా, మాజీ సర్పంచి మందపాటి రమేష్ రెడ్డి, సర్పంచులు కుసం నాగిరెడ్డి, వినుకొండ కోటేశ్వరరావు, షేక్ ఇమాంవలి, కౌన్సిలర్లు నగుబండి గురువులు, మందపాటి వీరారెడ్డి, ఈదా వెంకటరెడ్డి, చాట్ల క్రాంతి కుమార్, వందనపు వెంకటరామయ్య, షేక్ రఫీ, వేల్పుల ధర్మదేవ్, నాయకులు ముశ్యం వెంకటేశ్వర్లు, కుందూరు తిరుపతిరెడ్డి, గరిణే పుల్లారావు, జంగాల సింగరయ్య యాదవ్, మునగా శ్రీనివాసరావు, కొమ్ము బుజ్జి, గాదె రామకృష్ణారెడ్డి, షేక్ డాడీ, బత్తుల బాలయ్య, మీసాల ఆనంద రావు, చాప శేషయ్య, మునగా కొండలు, సైసావలి, కొరప్రాటి ఎర్రయ్య, బొల్లంపల్లి మరియదాసు, బొమ్మిరెడ్డి శ్రీను, మోమిన్ నాగుల్ మీరా, హనుమంత రావు, రామారావు, పాపా, నరసింహారావు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

దుర్గి: మండల కేంద్రమైన దుర్గి, కోలగుట్ల, కంచరగుంట, ధర్మవరం, ఆత్మకూరు, పోలేపల్లి, అడిగొప్పల పలు గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా యార్డు మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శెట్టిపల్లి యలమంద, పార్టీ మండల కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, చింతా నరసింహారావు, వెలిదండి జ్యోతి, గోపాల్, చింతా రామకృష్ణ, తోటకూర వెంకటేశ్వర్లు, కోరె కొండలు, తోటా మూర్తి, తురకా శ్రీను, ఎంపీటీసీ బొంతా కృష్ణ, ఎన్ ఆంజనేయులు, మాదాసు వాసు, కందుకూరి నరేష్, ఉప్పు శ్రీను, దేవరకొండ పుల్లారావు, బండ్ల నారాయణ, గుండాల వెంకట్రామయ్య పాల్గొన్నారు.

మాచర్ల మండలంలో...

మాచర్ల రూరల్: మండలంలోని కొత్తపల్లిలో వైఎస్సార్ జయంతిని సర్పంచి ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతురెడ్డి కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరికట్ల పున్నారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, డి.కొండలు, బాలిరెడ్డి, జయభారత్ రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి

మాచవరం: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన మాచవరం మండపాల సెంటర్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు శివాయాదవ్, జిల్లా కార్యదర్శి జిలుగు నరసింహారెడ్డి, సర్పంచి రాగిడి నరేష్, మండల కో-ఆప్షన్ మెంబర్ జానీ, ఎంపీటీసీ గురవయ్య, నాయకులు దారం లచ్చిరెడ్డి, అంబటి కోటయ్య, అనిల్‌కుమార్, వంకాయల రమేష్, మాబు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా దివంగత నేత వైఎస్సార్‌కు నివాళి

విజయపురిసౌత్: పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని పార్టీ విజయపురిసౌత్ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత నాగార్జునసాగర్ డ్యాం ముఖ ద్వారం వద్ద దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్కే మస్తాన్, బీర్నిడి రమేష్, పూరి, ఇస్మాయిల్, సునీల్, సుమన్, లాకా వెంకటరమణ, వంకాయలపాటి రామదాసు, సంతవరపు మురళి, కె.అప్పలస్వామి, మల్లి శ్రీను, నారి, సంతవరపు వెంకట్రావు, మల్లిశ్రీను, రమణ, గుర్రం సాగర్ పాల్గొన్నారు.

నాగులవరంలో...

విజయపురిసౌత్: మాచర్ల మండలం నాగులవరంలో మంగళవారం వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఐ.శ్రీను యాదవ్, వి. నర్సయ్య యాదవ్, జి.శివరంగయ్య యాదవ్, కె.బాలకృష్ణ, బి.రామకృష్ణ యాదవ్, బత్తుల కోటేశ్వరరావు యాదవ్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్సార్

వెల్దుర్తి: వైఎస్సార్ జయంతిని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో ఉప్పలపాడులో భారీ కేక్ కట్ చేసి, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.కోటిరెడ్డి, ఎం.సీతారామిరెడ్డి, ఈ.గంగాధర్‌రెడ్డి, కె.కోటిరెడ్డి, ఎం.గోవిందరెడ్డి, చల్లా సాంబిరెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, బుగ్గమల్లయ్య, ఎన్.మల్లయ్య, కాటిపల్లి వెంకయ్య, ఎంపీటీసీ రాజయ్య, పోతురాజు పాల్గొన్నారు.

గురజాల మండలంలో..

గురజాల రూరల్: మండల పరిధిలోని చర్లగుడిపాడులో వేముల చలమయ్య, కావూరి అంజిబాబు, పులిపాడులో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి, జంగమహేశ్వరపురంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్ పోలు వీరారెడ్డి, వి.అమరారెడ్డి, దైదలో తాయా నాయుడు, అంబాపురంలో పాశం పాపిరెడ్డి ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

రైల్వే స్టేషన్ రోడ్డులో...

మాచర్ల: పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో వైఎస్సార్ అభిమాని గుత్తికొండ మల్లారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని రింగురోడ్డులో పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కారంపూడిలో..

కారంపూడి: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం కారంపూడిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మి రెడ్డి ఎర్రగురవారెడ్డి, మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, కొమ్ము చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య, వేముల లింగయ్య, షేక్ అక్బర్, షేక్ ఆరీఫ్, చిలుకూరి రవీంద్రారెడ్డి, అంతరగడ్డ ఏసోబు, గుండెబోయిన శివ, కిల్లా కాశి, గుండెబోయిన దినకర్ బాబు, పుల్లరెడ్డి, అంజిరెడ్డి, పంగులూరి కిట్టయ్య పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు

గురజాల: మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మనాయుడు సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య ప్రదాత వైఎస్ రాజశేఖర రెడ్డి అని ఆయన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, వేముల చలమయ్య, పోలు వీరారెడ్డి, వి.అమరారెడ్డి, షేక్ పీర్ అహ్మద్, చల్లా కాశీబాబు తదితరులున్నారు.



గురజాల బ్రహ్మనాయుడు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జీబీసీ కాలనీలో..

స్థానిక జీబీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా చినకోటేశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాజీ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీబాబు, పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, కొమ్మినేని రవిశంకర్ పాల్గొన్నారు.



జీబీసీ కాలనీలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు



నారాయణపురం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న నేతలు



దుర్గిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు



మాచవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం



విజయపురిసౌత్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకుడు రామిరెడ్డి



పిడుగురాళ్లలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

మహానేత వైఎస్సార్ చిరస్మరణీయుడు



రెంటచింతల: మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడలలో నడుద్దామని వైఎస్సార్ సీపీ మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పాముల సంపూర్ణమ్మ, రెంటచింతల-3 ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక జెండాచెట్టు వద్ద, మాచర్ల- గుంటూరు ప్రధాన రహదారి వద్ద నున్న మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులతో కలిసి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఏరువ ప్రతాప్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, తుమ్మా ఇన్నారెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, ఆదూరి సాగర్‌రెడ్డి, పులి కోటిరెడ్డి, గుండా కిశోర్, చింతా సుబ్బారావు, గుదె గురవారెడ్డి, కె. నారాయణ పాల్గొన్నారు. మండలంలోని రెంటాల, మిట్టగుడిపాడు, పాలువాయి, పశర్లపాడు, గోలి, మల్లవరం గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



కారంపూడిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మాచర్ల బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ కార్యకర్తలు



ఉప్పలపాడు బస్టాండ్ సెంటర్‌లో కేక్ చేస్తున్న వెంకటేశ్వరరెడ్డి తదితరులు



అంజనాపురం రైల్వే గేట్ వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

మాచర్లలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మాచర్ల: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 105 మంది రక్తదానం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ పోతురెడ్డి కోటిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు అబ్దుల్ జలీల్, కె. కోటయ్య, బి.ఏడుకొండలు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనులు, నాయకులు మేకల కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎస్సీ విభాగ రాష్ట్ర కార్యవర్గ మాజీ నాయకులు బొంగురు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర డైరెక్టర్ కె. కోటయ్య యాదవ్, పట్టణ అధ్యక్షులు పోలా శ్రీను, పల్నాడు జిల్లా ఎస్సీ విభాగం నాయకులు కొమ్ము చంద్రశేఖర్, మాచర్ల సుందరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి పెద్ద మల్లుస్వామి, ఎం.సరోజనీ, అన్నెం అనంతరావమ్మ, ఎం.కోటిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్నా రామకృష్ణ, ఎస్.నాగరాజు, సిహెచ్.సాంబిరెడ్డి, ఎస్.చెన్నకేశవరెడ్డి, బి.భాస్కరరెడ్డి, బి.శ్రీనివాసరావు, సర్పంచి వి.చిన్నా, బాలిరెడ్డి, చల్లా మోహన్, ప్రసాద్, నాగూర్, మస్తాన్, గుత్తికొండ మల్లారెడ్డి, సులేమాన్, శివారెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువజన కార్యకర్త

వైఎస్సార్‌సీపీ మాచర్ల మున్సిపల్ కమిటీ ఇదే



నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ పార్టీ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్షుడిగా పోలా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మందా సంతోషరావు, షేక్ కరిముల్లా, ప్రధాన కార్యదర్శులుగా బిజ్జం సుధాకరరెడ్డి, కామనబోయిన నాగరాజు, దేవెళ్ల సాంబశివరావు, మారాబత్తుల రమేష్, కార్యదర్శులుగా వడ్డెగుంట శివ, మాచర్ల వెంకటేశ్వర్లు, బొడ్డు చిననరసింహారావు, దాసరి చెన్నకేశవరావు, మక్కెన నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఆడిపి ధనలక్ష్మి, కొమ్మిరెడ్డి గిరివర్ధనరెడ్డి, పాదిలి అంజయ్య, మార్తల జోజిరెడ్డి, షేక్ ఇబ్రహీం, తుమ్మా మర్రెడ్డి, తేరపాటి రమేష్, కొండవీటి విక్రంఫణి, మందా దాసు, నాగెళ్ల సత్యం, దూపాటి లింగరాజు, మీసాల సాయిభరత్, చల్లా కాశయ్య, శీలం మల్లారెడ్డి, గుత్తికొండ మల్లారెడ్డి, మాచర్ల కృష్ణ, ఉండేల వీరారెడ్డి, మాచర్ల హరీష్‌బాబు, పగిడిబోయిన ఇంద్రసేనాగౌడ్, మాచర్ల వందనకుమార్, సింగమ్ జానకిరామారావు, కొమెర శ్రీనివాసరావు, కొమ్మనబోయిన చంద్రశ్రీను, పాణం వెంకటరెడ్డి, నట్టువ శ్రీనివాసరావు, షేక్ సుభాని, సయ్యద్‌రషీద్, షేక్ అబ్దుల్‌ఖాదర్, షేక్ మహబూబ్‌జానిబాషా, కె.భాస్కరరావు, ఎస్.రాధాకృష్ణ నియమితులయ్యారు.